


# అక్షరకలం

epaper. aksharakalam. com

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 103 | 01-07-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00


## కావాలనే తెలంగాణపై

# బిజెపి కక్ష

### ఎరువుల సరఫరాలో తీవ్ర నిర్లక్ష్యం

### బిజెపి, బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

2 లో..





**తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేదు కాబట్టి ఉద్దేశపూర్వకంగా ఎరువుల సరఫరాలను తగ్గించి ఇబ్బందులు సృష్టిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎరువుల సరఫరా భారతీయ జనతా పార్టీ బాధ్యత అని చెప్పుకొచ్చారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఎరువుల సకాలంలో విడుదల చేయడంలో ఇద్దరు కేంద్రమంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు.**

ఈ సందర్భంగా పట్టణంలోని 17, 18 వార్డుల్లో కొనసాగుతున్న సర్ ఓటర్ సవరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తయారు చేసే ఎరువులతో పాటుగా తెలంగాణలో ఉన్న ఎరువుల ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్రానికి అప్పగించాలని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడితే భారతీయ జనతా పార్టీ నాయకుల ఇళ్ల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎరువుల కొరత విషయంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.





## తృణమూల్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ

తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి కోల్‌కతా హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ బ్యాంక్ ఖాతాల ఫ్రీజింగ్‌ను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలన్న టీఎంసీ విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. టీఎంసీ బ్యాంక్ ఖాతాల నిలిపివేత కారణంగా పార్టీ కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని, తక్షణ విచారణ అవసరమని ఆ పార్టీ తరఫు న్యాయవాదులు న్యాయస్థానాన్ని కోరారు. అయితే ఈ అంశంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి కనిపించడం లేదని పేర్కొంటూ కోల్‌కతా హైకోర్టు వెంటనే విచారణ చేపట్టేందుకు నిరాకరించింది.


2




## ఆశారాం బాపుకు దక్కని ఊరట

2013లో ఓ బాలికపై అత్యాచారం కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న స్వయంప్రకటిత ఆధ్యాత్మిక గురువు బాబా ఆశారం బాపునకు సుప్రీంకోర్టులో తాత్కాలికంగా ఊరట లభించలేదు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించింది. తనపై విధించిన జీవిత ఖైదును సమర్థిస్తూ రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఆశారాం బాపు సుప్రీంకోర్టులో సవాలు చేశారు.

2



## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై విద్యార్థులకు ఊరట

ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే జులై 6వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో గత విచారణ సందర్భంగా జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు అప్పటివరకు కొనసాగుతాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. గత విచారణలో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయరాదని పేర్కొంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్-9లోని నాలుగు నిబంధ న ల అమలుపై తాత్కాలికంగా స్టే విధించింది.

2

## భారత నూతన ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్

### పదవీ బాధ్యతలు స్వీకరించిన జనరల్ ధీరజ్


**న్యూఢిల్లీ,**



భారత సైన్యానికి నూతన అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. దేశ 31వ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. జనరల్ ఉపేంద్ర ద్వివేది స్థానంలో.. కొత్త ఆర్మీ చీఫ్ కమాండ్ చేపట్టారు. ఆర్మోర్డ్ కార్ప్స్ విభాగం నుంచి ఆర్మీ చీఫ్ పదవిని అధిష్ఠించిన 7వ అధికారిగా ధీరజ్ సేథ్ రికార్డు సృష్టించారు. సౌత్ బ్లాక్ లాన్స్‌లో సైనిక సంప్రదాయాల మధ్య అధికారికంగా కొత్త ఆర్మీ చీఫ్ బాధ్యతలు స్వీకరించారు. 1986లో ఆర్మోర్డ్ కార్ప్స్‌లో కమిషన్డ్ అధికారిగా జనరల్ ధీరజ్ సేథ్ ప్రస్థానం ప్రారంభించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద నిరోధక దళానికి కమాండర్‌గా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఆయనకు ఉంది. సైన్యంలో కీలకమైన సదరన్ కమాండ్, సౌత్ వెస్ట్రన్ కమాండ్.. రెండింటికీ ఆర్మీ కమాండర్‌గా ధీరజ్ సేథ్ వ్యవహరించారు. రక్షణ విభాగంలో లానింగ్, కేపబిలిటీ డెవలప్‌మెంట్‌లో విశేష అనుభవం.. సైన్యం ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారించారు.

## 30 నెలల్లో రూ.30 వేల కోట్ల

# రైతుభరోసా నిధుల ఎగవేత



వార్త 2లో

## రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో భారీ పేలుడు

### పేలుడు ధాటికి గోడలు, కిటికీలు ధ్వంసం

### పేలుడు మిస్టరీపై పోలీసులు ఆరా



2

## వరంగల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

### బీజేపీ నాయకులకు మంత్రి పొన్నం సవాల్




# తృణమూల్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ

## పార్టీ బ్యాంక్ ఖాతాల ఫ్రీజ్‌పై అత్యవసర విచారణకు నో

**కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి**

తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి కోల్‌కతా హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ బ్యాంక్ ఖాతాల ఫ్రీజింగ్‌ను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలన్న టీఎంసీ విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. టీఎంసీ బ్యాంక్ ఖాతాల నిలిపివేత కారణంగా పార్టీ కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని, తక్షణ విచారణ అవసరమని ఆ పార్టీ తరఫు న్యాయవాదులు న్యాయస్థానాన్ని కోరారు. అయితే ఈ అంశంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి కనిపించడం లేదని పేర్కొంటూ కోల్‌కతా హైకోర్టు వెంటనే విచారణ చేపట్టేందుకు నిరాకరించింది. ఈ కేసును విచారించిన జస్టిస్ అమృతా సిన్హా సాధారణ లిస్టింగ్ ప్రక్రియ ప్రకారమే పిటిషన్ విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యల నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు బ్యాంక్ ఖాతాలు స్తంభించిపోయాయి. ఖాతాలు ఫ్రీజ్ చేయడం వల్ల ఆ పార్టీ రోజువారీ కార్యకలాపాలు, ఉద్యోగుల చెల్లింపులు, సంస్థాగత వ్యయాలు, రాజకీయ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన నిధుల వినియోగంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని టీఎంసీ న్యాయవాదులు వాదించారు. అయితే హైకోర్టు తక్షణ ఉపశమనం ఇవ్వడానికి నిరాకరించడంతో టీఎంసీ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కేసు విచారణకు వచ్చే వరకు ఆ పార్టీ నేతలు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దిలా ఉండగా, కోల్‌కతా హైకోర్టు నిర్ణయం నేపథ్యంలో తదుపరి న్యాయపరమైన అవకాశాలను పరిశీలిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం, అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశంపై ఆలోచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారం పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసు రెగ్యులర్ విచారణలో కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# ఆశారాం బాపుకు దక్కని ఊరట

## బెయిల్ మంజూరుకు సుప్రీం నిరాకరణ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

2013లో ఓ బాలికపై అత్యాచారం కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న స్వయంప్రకటిత ఆధ్యాత్మిక గురువు బాబా ఆశారం బాపునకు సుప్రీంకోర్టులో తాత్కాలికంగా ఊరట లభించలేదు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించింది. తనపై విధించిన జీవిత ఖైదును సమర్థిస్తూ రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఆశారాం బాపు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం రాజస్థాన్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఆశారాం పిటిషన్‌పై రెండు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం స్పందించే వరకు ఆశారాంకు ఎలాంటి బెయిల్ మంజూరు చేయబోమని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా ఆశారాం తరఫు న్యాయవాదులు వైద్య కారణాలను ప్రస్తావిస్తూ బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. అయితే ప్రస్తుతం అలాంటి తక్షణ ఉపశమనానికి అవకాశం లేదని ధర్మాసనం తెలిపింది. ప్రాణాలకు ముప్పు కలిగించేంత తీవ్రమైన అత్యవసర పరిస్థితి ఉన్న సందర్భాల్లో మాత్రమే బెయిల్ అంశాన్ని పరిశీలించగలమని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. రాజస్థాన్ ప్రభుత్వం సమర్పించే కౌంటర్‌ను పరిశీలించిన తర్వాతే బెయిల్‌పై తదుపరి నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది. కాగా, 2013లో రాజస్థాన్‌లో ఓ మైనర్‌పై అత్యాచారం చేసిన కేసులో ఆశారాం బాపు దోషిగా తేలారు. అనంతరం న్యాయస్థానం ఆయనకు జీవిత ఖైదు విధించింది. ప్రస్తుతం ఆశారాం జోధ్‌పూర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో ఆయన న్యాయపరమైన పోరాటం కొనసాగుతున్నప్పటికీ, తక్షణ ఉపశమనం మాత్రం లభించలేదు. ఇప్పుడు రాజస్థాన్ ప్రభుత్వం సమర్పించే అఫిడవిట్, తదుపరి విచారణలో కోర్టు అభిప్రాయం కీలకంగా మారనున్నాయి.

# ఫీజు రియంబర్స్‌మెంట్‌పై విద్యార్థులకు ఊరట

## హైకోర్టులో విచారణ జూలై 6కు వాయిదా

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

: ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే జులై 6వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో గత విచారణ సందర్భంగా జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు అప్పటివరకు కొనసాగుతాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. గత విచారణలో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయరాదని పేర్కొంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్‌–9లోని నాలుగు నిబంధనల అమలుపై తాత్కాలికంగా స్టే విధించింది. హైకోర్టు జారీ చేసిన ఈ మధ్యంతర ఉత్తర్వులు జులై 6వ తేదీ జరిగే తదుపరి విచారణ వరకు అమల్లో ఉంటాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో సంబంధిత విద్యాసంస్థలు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నెలకొన్న అనిశ్చితికి తాత్కాలిక ఉపశమనం లభించినట్లైంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానానికి సంబంధించిన వివిధ అంశాలపై పిటిషనర్లు కోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలోని కొన్ని నిబంధనలపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జులై 6వ తేదీ జరగనున్న తదుపరి విచారణలో ప్రభుత్వం, పిటిషనర్ల వాదనలను పరిశీలించనుంది. అనంతరం హైకోర్టు మరిన్ని ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది. ఈ కేసు తీర్పు రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులు, విద్యాసంస్థలపై ప్రభావం చూపే అవకాశముండటంతో ఆసక్తి నెలకొంది.

# 30 నెలల్లో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధుల ఎగవేత

## సభల పేరుతో నాటకాలు తప్ప రైతులకు చేసిందేమీ లేదు

## మరోమారు ఎక్స్ వేదికగా రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

30 నెలల పాలనలో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధులను ఎగ్గొటారని, పైగా సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. ఏకంగా నాలుగుసార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టారని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. మంగళవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి విరుచుకుపడ్డారు. మీ 30 నెలల ముదనష్టపు పాలనలో దాదాపు రూ.30 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట నాటకాలు ఆడటానికి ఏమాత్రం సిగ్గనిపిస్తలేదా? గత రెండున్నరేళ్లలో ఎగ్గొట్టిందే ఎక్కువ అని 70 లక్షల మంది రైతులు శాపనార్థాలు పెడుతుంటే.. ఆశీర్వాద సభల పేరిట డ్రామాలా? కేవలం ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగ సభ పెట్టే.. నీ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించు కుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా నాలుగుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టిన మీ ద్రోహాన్ని రైతులు మరిచిపోతారని అనుకోవడం మీ అవివేకమే. ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తానని గ్యారెంటీల గారడీ చేసి, చివరికి ఉన్నది ఊడగొట్టే దుస్థితి తెచ్చినందుకు ముందు ముక్కునేలకు రాయాలి. అరకొరగా ఒకటి, రెండు ఎకరాలకు వేసినట్టు చేసి చేతులు దులుపుకుంటున్న మీ పాపం మిమ్మల్ని నిరంతరం శాపంలా వెంటాడటం ఖాయం. ఇప్పటికే రూ.50 వేల కోట్లతో చేయాల్సిన రెండులక్షల రుణమాఫీని, చారాణా కూడా చేయకుండా అధికారంలోకి రాగానే అన్నదాత గొంతుకోశావు. 72 సార్లు నీ ఢిల్లీ టూర్లకు, పనికిరాని ఈ పబ్లిక్ మీటింగ్‌లకు పెడుతున్న కోట్ల రూపాయల ఖర్చును ఆదాచేసి ఉంటే రైతులకు పెట్టుబడి సాయం దక్కేది. రాష్ట్రవ్యాప్తంగా యూరియా దొరకక అల్లాడుతున్న అన్నదాతల కష్టాల నుంచి అటెన్షన్ డైవర్షన్ చేసే ఈ దిక్కుమాలిన చర్యలు ఏమాత్రం పనిచేయవని గుర్తుపెట్టుకో. కేంద్రం ఎంత కొంటే అంతే కొంటామని పంట కొనుగోళ్ల బాధ్యత నుంచి పూర్తిగా తప్పుకున్న మీ చేతకానితనాన్ని చూసి అన్నదాతలు పట్టలేని కోపంతో రగిలిపోతున్నారు. కేసీఆర్ టంచన్‌గా 11 సార్లు, రూ.73 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాలో వేసి రాష్ట్రంలో వ్యవసాయ విప్లవానికి నాంది పలికారు. పదేళ్లు పండగలా సాగిన వ్యవసాయాన్ని దండగలా మార్చి, రైతుకు వెన్నుపోటు పొడుస్తున్న మీ దుర్మార్గాన్ని అన్నదాతలు ఎన్నటికీ క్షమించే ప్రసక్తే లేదు.

# కావాలనే తెలంగాణపై బిజెపి కక్ష

## ఎరువుల సరఫరాలో తీవ్ర నిర్లక్ష్యం

## బిజెపి, బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**





తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేదు కాబట్టి ఉద్దేశపూర్వకంగా ఎరువుల సరఫరాలను తగ్గించి ఇబ్బందులు సృష్టిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎరువుల సరఫరా భారతీయ జనతా పార్టీ బాధ్యత అని చెప్పుకొచ్చారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఎరువుల సకాలంలో విడుదల చేయడంలో ఇద్దరు కేంద్రమంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 17, 18 వార్డుల్లో కొనసాగుతున్న సర్ ఓటర్ సవరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తయారు చేసే ఎరువులతో పాటుగా తెలంగాణలో ఉన్న ఎరువుల ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్రానికి అప్పగించాలని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడితే భారతీయ జనతా పార్టీ నాయకుల ఇళ్ల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎరువుల కొరత విషయంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అభివృద్ధి గిట్టని బిజెపి, బిఆర్ఎస్ నేతలు అదేపనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చేసే మంచి పనులను జీర్ణించుకోలేక భవిష్యత్తులో అధికారం దక్కదనే ఆవేశం, ఆక్రోశంతో కేటీఆర్,హరీష్ రావులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఎవరిపైనా కక్షపూరిత చర్యలు తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. తప్పుచేసిన వాళ్లను జైలులో వేస్తేనే శిక్షించినట్లు కాదు. ప్రతి ఎన్నికల్లో వాళ్లను ఓడించి ప్రజలు శిక్షిస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని బీజేపీ పగటి కలలు కంటోందని మంత్రి ఎద్దేవా చేశారు. ఆశ ఉండడంలో తప్పులేదని, కానీ ఆ పార్టీ అత్యాశకు పోతోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్.. ఒకే తాను ముక్కలని విమర్శించారు. కాళేశ్వరం అవినీతి, థర్మల్ పవర్ ప్లాంట్ల అక్రమాలపై సీబీఐ విచారణ కోరితే.. కేంద్రం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

# వరంగల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

## బీజేపీ నాయకులకు మంత్రి పొన్నం సవాల్

**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**

వరంగల్ అభివృద్ధి గురించి మాట్లాడే ముందు బీజేపీ నాయకులు ప్రజలకు నిజాలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ చేశారు. కొత్తగా జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన నాయకుడు కేవలం తనను తాను నిరూపించుకోవాలనే ఉద్దేశంతో వాస్తవాలు తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వరంగల్ ఎయిర్‌పోర్టును మంజూరు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానిదే. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇప్పటికే ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఎయిర్‌పోర్టు ప్రక్రియ వేగం పుంజుకుంది. పదేళ్లు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పూర్తి చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా పట్టణాల అభివృద్ధికి మా ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తోంది. హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో సుమారు రూ.5 వేల కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించాం. హైదరాబాద్ తర్వాత వరంగల్‌ను అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం. స్మార్ట్ సిటీ నిధులపై ఆరోపణలు చేసే బీజేపీ, పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలి. నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితి ఎందుకు వచ్చిందో కూడా సమాధానం ఇవ్వాలన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్న తీరు ఆశ్చర్యంగా ఉంది. కార్పొరేషన్‌లో మెజారిటీ లేకుండా మేయర్ అవుతామని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అన్నారు. ఎరువుల సరఫరా విషయంలో కూడా బీజేపీ వాస్తవాలను వక్రీకరిస్తోంది. ఎరువులు తయారు చేసి రాష్ట్రాలకు పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వమే. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వాటిని అందించే బాధ్యతను నిర్వర్తిస్తోంది. తెలంగాణకు రావాల్సిన నిధులు, ఎరువుల విషయంలో కేంద్రం అన్యాయం చేస్తోందన్నారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్లే ప్రతి రూ.10లో తిరిగి కేవలం రూ.3 మాత్రమే వస్తున్నాయి. మిగిలిన నిధుల గురించి కేంద్రం సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రి గారు, మంత్రులు పలుమార్లు ఢిల్లీ వెళ్లినా రాష్ట్రానికి రావాల్సిన నిధులపై స్పందన లేదన్నారు. వరంగల్ అభివృద్ధిపై కేంద్ర మంత్రి బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎవరైనా బహిరంగ చర్చకు రావచ్చు. తెలంగాణకు బీజేపీ చేసిన మేలు ఏమిటో, వరంగల్ అభివృద్ధికి వారు చేసిన కృషి ఏమిటో ప్రజల ముందే చర్చిద్దాం అని మంత్రి అన్నారు.

# ఆలయ భూ కేటాయింపుల్లో పారదర్శకత

## యాజమాన్య హక్కులు ఆలయాలకే ఉండాలి

## తిరుమల తరహా విధానం అధ్యయనం చేయండి

## అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్,**

స్థలాలు ఎవరికి కేటాయించినప్పటికీ, ఆయా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు మాత్రం ఆలయాలకే ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి, భూ కేటాయింపులపై ఉన్నతాధికారు లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ భూముల పరిరక్షణ, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన నిర్మాణాలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు భూమి కేటాయింపు విషయమై స్పందిస్తూ, సదరు ల్యాండ్‌ను ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారమే కేటాయించాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే, ఆలయ పరిధిలో వివిధ మఠాలకు స్థలాలు ఇచ్చే అంశంపై స్పష్టమైన, పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కుల సంఘాలకు స్థలాల కేటాయింపులపై కూడా నిర్దిష్ట నిబంధనలతో కూడిన ఒక పాలసీని సిద్ధం చేయాలని చెప్పారు. ఈ భూ కేటాయింపుల ప్రక్రియలో దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలలో అనుసరిస్తున్న నిబంధనలు, విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశర చేశారు. యాదగిరిగుట్టపై భక్తుల వసతి కోసం నిర్మించతలపెట్టిన అతిథిగృహాల నిర్మాణంలోనూ తిరుమల మోడల్‌నే అనుసరించాలని పేర్కొన్నారు. కొండపై కాటేజీలు, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణం చేపట్టేందుకు ఆసక్తి చూపే దాతలు, సంస్థల వివరాలతో కూడిన జాబితాను తక్షణమే రూపొందించాలని, వీరికి విడతలవారీగా నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో ఒక ప్రత్యేక టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణ పనులు, నాణ్యతపై గతంలో నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి, దానిపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదికను తనకు అందజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు గడువు విధించారు.

# దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

## మనం అభివృద్ధి చెందడమే కాదు..

## వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి

## గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**విశాఖపట్నం,**

దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు. స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

## లారీలో రహస్యంగా తరలిస్తున్న 525 కిలోల గంజాయి స్వాధీనం

**భద్రాద్రి కొత్తగూడెం,**

కొత్తగూడెం జిల్లాలో ఈగల్ ఫోర్స్, స్థానిక పోలీసులు.. భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు చేశారు. సారపాక ఐటీసీ వెస్ట్ గేట్ సమీపంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఒడిశా అడవుల నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా ఉత్తరప్రదేశ్‌కు అక్రమంగా తరలిస్తున్న భారీ గంజాయి రవాణాను పోలీసులు అడ్డుకున్నారు. నిందితులు పోలీసుల కళ్లు గప్పేందుకు లారీలో ప్రత్యేకంగా ఒక రహస్య భాగాన్ని ఏర్పాటు చేసి అందులో గంజాయిని దాచి తరలిస్తున్నారు. అయితే చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు లారీని సోదా చేసి, దాదాపు 525 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ గంజాయి విలువ మార్కెట్లో సుమారు 2.62 కోట్ల రూపాయలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సంయుక్త ఆపరేషన్‌లో పోలీసులు ముగ్గురు నిందితులను ఘటనా స్థలంలోనే అరెస్ట్ చేశారు. గంజాయి రవాణాకు ఉపయోగిస్తున్న లారీతో పాటు, దానికి ఎస్కార్ట్‌గా వ్యవహరిస్తున్న ఒక పల్సర్ బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు నిందితుల వద్ద ఉన్న 5 మొబైల్ ఫోన్లు, రూ.10,570 నగదును పోలీసులు సీజ్ చేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# రోడ్డు పనులు ప్రారంభం....

- సీతారాం తండాలో నాలుగో వార్డ్ మెంబర్ అజ్మీర లాల్ సింగ్.....



**మెదక్/కొల్చారం, జూన్30( అక్షర కలం):**

కొల్చారం మండలంలోని తుకారాం తండాలో నాలుగో వార్డ్ మెంబర్ అజ్మీర లాల్ సింగ్ తన సొంత ఖర్చులతోగమ్యా కుంట నుండి పలుగుతాండ వరకు నూతన రోడ్డు ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. రోడ్డు పనులు ప్రారంభించినందుకు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తాండ నాయకులైన మాలోత్ మాన్సింగ్, మాలోత్ దీప్లా, అజ్మీర మదన్, నూనవత్ కిషన్, నునావత్ నవీన్, నూనవత్ శ్రీకాంత్, అజ్మీరా రవి, అజ్మీర నవీన్, బాలయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులకు భంగం కలిగించొద్దు - గద్వాల నాయబ్ తాసిల్దార్ అజిత్ కుమార్



**గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**

సమాజంలో ఎవరి హక్కులకు భంగం కల్గించొద్దని గద్వాల నాయబ్ తహసీల్దార్ అజిత్ కుమార్ అన్నారు. గద్వాల మండలం జిల్లెడబండ గ్రామంలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, గ్రామీణ ప్రజల్లో పౌర హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గద్వాల నాయబ్ తాసిల్దార్ అజిత్ కుమార్ వెల్లడించారు. పౌర హక్కుల దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాలను, దాని ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో మెలిగేలా, పౌర హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. రాజ్యాంగ విలువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నగేష్, జిల్లెడబండ పాఠశాల హెచ్ఎం వెంకటన్న, పంచాయతీ కార్యదర్శి, జీపీఓ, స్థానిక పోలీస్ కానిస్టేబుల్ మరియు గ్రామస్తులు పెద్ద ఉన్నారు.

# నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30 పోలీసు యాక్ట్ అమలు

## అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలకు నో.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్పీ డి. జానకి

**మహబూబ్‌నగర్ . జూన్ 30 అక్షర కలం :**

జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జులై 1 నుంచి జులై 31 సాయంత్రం 6 గంటల వరకు నెల రోజుల పాటు 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె పలు ఆంక్షలను ప్రకటించారు. ఈ కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లా పరిధిలో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, పబ్లిక్ మీటింగులు




నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగించే చర్యలు, ప్రజా ఆస్తులకు నష్టం కలిగించే కార్యక్రమాలు చేపట్టకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు. ఆదేశాలను ఉల్లంఘించి అనుమతి లేకుండా నిరసనలు, ర్యాలీలు లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యక్రమాలు నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# కోటి తలంబ్రాల వరి విత్తనాలకు పూజలు.

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలంశ్రీసీతారాములకల్యాణానికిప్రతిఏటాసమర్థిస్తున్నకోటితలంబ్రాల మహా యజ్ఞంలో భాగంగా శ్రీకృష్ణ చైతన్య,సంఘంబృందంవరివిత్తనాలకు పూజలునిర్వహించారు. పదహారో వ కోటి తలంబ్రాల మహాయజ్ఞంలో భాగంగాఈరోజుభద్రాచలంచేరుకున్న శ్రీకృష్ణచైతన్య,సంఘంఅధ్యక్షులుఅప్పారావు,బృందం వరి విత్తనాలకు పూజలు నిర్వహించారు. ముందుగా అంబసత్రంనుంచిరామనామస్మరణలమధ్యఆలయానికిచేరుకున్నబృందం ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు. ప్రధానఆలయంలోనిస్వామివారిఎదుట విత్తనాలకు పూజలు చేశారు. తూర్పుగోదావరిజిల్లాగోకవరంమండలంఅచ్యుతాపురంగ్రామంలోస్వావారికి కేటాయించిన భూమిలో పంటను పండించి కోటి తలంబ్రాలు తయారు చేస్తున్నారు. వీటినికోరుకొండలోస్వామివారికి కోటాయించిన భూమిలో చల్లి పంటను పండిస్తారు. అనంతరం ఐదురాష్ట్రాల్లోనిసుమారునాలుగువేల మంది మహిళా భక్తులకు వరి ధాన్యాన్ని పంపిణీ చేస్తారు. వారంతా రామనామ స్మరణ మధ్య వడ్లను ఒలిచికోటితలంబ్రాలనుతయారుచేసిసీతారాములకల్యాణానికిసమర్పిస్తారు.



# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునేలా చదవాలి

## మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి.

## నిబంధనలు పాటించని ఉపాధ్యాయుడికి మెమో జారీ.

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**



విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేలా చదవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం గద్వాలలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ సి ప్రతి విద్యార్థికి కీలక దశ అని, ప్రస్తుతం బాగా చదివితేనే తమ భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టుల్లో ప్రత్యేక దృష్టి సారించి సాధన చేసేలా ఉపాధ్యాయులు బోధించాలని ఆదేశించారు. గతేడాది పదవ తరగతి విద్యార్థులు సాధించిన మార్కుల కంటే ప్రస్తుత విద్యార్థులు ఇంకా ఎక్కువగా సాధించాలని ఆకాంక్షించారు. ఇటీవల జిల్లాలోని ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేకంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎవరైనా సెలవు పెడితే ఒకటి, రెండు రోజులు ముందుగానే సంబంధిత ఉన్నతాధికారులకు సెలవు చీటీ ఇవ్వాలని చెప్పినప్పటికీ పాఠశాలకు చెందిన ఒక ఉపాధ్యాయుడు మంగళవారం ఉదయం వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు మెమో జారీ చేయాలని జిహెచ్ఎం రేణుకా దేవిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ తో పాటు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించారు. ఫుడ్ కమిటీ సభ్యులుగా ఉన్న విద్యార్థులు క్రమం తప్పకుండా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, అందుకు అనుగుణంగా భోజనాన్ని వండించాలని ఆదేశించారు. పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు యూ డైఎస్ లో నమోదు చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థిని నందిని ఫుట్ బాల్ లో ప్రతిభ చాటి గచ్చిబౌలిలోని నేషనల్ స్పోర్ట్స్ అకాడమీకి ఎంపికవడంతో కలెక్టర్ విద్యార్థినిని శాలువాతో సన్మానించి అభినందించారు.

# నారాయణపేటలో అక్రమ మైనింగ్, ఆక్రమణలపై జిల్లా జర్నలిస్టుల ఆందోళన; - తహసీల్దార్‌పై అవినీతి ఆరోపణలు ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,30)**



నారాయణపేట:నారాయణపేట పట్టణం మరియు పరిసర మండలాల్లో పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్, ఆక్రమణలు జరుగుతున్నట్లు స్థానిక జర్నలిస్టులు ఆరోపించారు. వారు పేర్కొన్న సంఘటనలలో తహసీల్దార్ కార్యాలయం నుంచి అక్రమ వసూళ్లు జరిగి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఫిర్యాదులకు స్పందన లేకపోవడానికి సంబంధించిన ఆరోపణలు హెడ్లైన్‌గా ఉన్నాయి. జర్నలిస్టుల సమితి తెలిపిన విషయాల ప్రకారం, గతంలో ప్రభుత్వ అవసరాల కోసం మంజూరు చేసిన మురం/రాళ్ల తవ్వక అనుమతులను ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు ప్రైవేటుగా పెద్ద ఎత్తున మైనింగ్ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం చెల్లుబాటు అయ్యే మైనింగ్ అనుమతులు లేకపోయినా ప్రభుత్వ గుట్టలలో మైనింగ్ కొనసాగుతుందన్నారు. అనుమానాల ప్రకారం, మైనింగ్ కార్యకలాపాలకు సంబంధించి తహసీల్దార్ కార్యాలయం నుంచి అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన ఫిర్యాదులు లభించాయని తెలిపారు. ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన విచారణ లేదా చర్యలు లేవని, భాదితుల అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని వారన్నారు. ఇవి తెలియజేసే ప్రయత్నంలో ఒక విలేకరికి సమాచారం అందించిన తర్వాత మైనింగ్ నిర్వాహకులకు సమాచారం చేరిందని, ఆ విలేకరిపై దాడి చేయడానికి ప్రయత్నించిన సంఘటన కూడా నమోదు అయింది. సంబంధిత ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు వేశారని వెల్లడించారు. ఈ దాడి ప్రయత్నం వెనుక తహసీల్దార్ పరిచయం ఉన్నదని కూడా అనుమానాలు ఉన్నాయని వారు తెలిపారు. అలాగే, నారాయణపేట పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ స్థాయి భూములు, ప్రత్యేకంగా సర్వే నంబర్ 14లో ఉన్న సుమారు ఒక ఎకరం స్థలాన్ని ఆక్రమించి ఉంచారని, ఆక్రమణపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోగా కొందరు ఆక్రమణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణ వచ్చినట్లు చెప్పారు. భూ రికార్డుల మార్పులు, మధ్యవర్తుల చేతిలో అక్రమ వసూళ్ల లావాదేవీలు జరుగుతుండటాన్ని కూడా జర్నలిస్టులు ఉద్ఘాటించారు. జర్నలిస్టులు అధికారులు మరియు సంబంధిత శాఖలపై నిష్పాక్షిక విచారణ చేయించి, నిజాలను బయటపెట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే అక్రమాలను వెల్లడించే వారికి డీజాస్టీభద్రత కల్పించాలని కోరుకుంటున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాద అంది తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ప్రజాస్వామ్యం

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**అక్షర కలం సిద్దిపేట జూన్ 30:**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ప్రజాస్వామ్యానికి అసలైన పునాది అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 17,18 వ వార్డులో మంగళవారం ఆయన పర్యటించారు. అక్కడ కొనసాగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఇంటింటికి వెళ్తున్న బిఎల్ఓ లు, బి ఎల్ ఏ లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నిపక్షపాతంగా ఓటర్ల నమోదు ప్రక్రియపూర్తిచేయాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం నేటి నుంచే రైతుల ఖాతాలో రైతు భరోసానిధులను విడుదల చేసిందని ప్రకటించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఓట్ల కోసమే రైతుబంధు పేరిట ఎస్ఎంఎస్ల ద్వారా హడావిడి చేసిందని నిధుల విడుదలకు నెలలు తరబడి సమయం తీసుకుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 నెలల్లో రూ.27 వేల కోట్ల ను రైతులకు అందించిందని గుర్తు చేశారు. గతంలో తొమ్మిది రోజుల్లోనే నిధులు వేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఈసారి కూడా అంతే వేగంగా పంపిణీ పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ఎరువుల సరఫరా పై బీజేపీ ఎంపీలు ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారి ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని బిఎల్ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూతనిస్తుంది

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 30:**



రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో గ్రామైక్య సంఘ భవనం, ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహశీల్దార్ వనజ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేయూత అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. గ్రామంలో 15 లక్షల రూపాయల డిఎంఎఫ్టి 2022-23 నిధులతో గ్రామైక్య సంఘ భవనం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళల సంక్షేమంలో భాగంగా వివిధ వ్యాపార రంగాలలో మహిళా భాగస్వామ్యాన్ని స్వాగతిస్తూ అవసరమైన రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తుందని, మహిళా సంక్షేమంలో భాగంగా అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళను కుటుంబ పెద్దగా గుర్తిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని, రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని తెలిపారు. రుణ సదుపాయం పొందిన స్వయం సహాయక సంఘాలు సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే మరింత రుణం పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించే విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములను చేస్తూ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పెట్రోల్ బంకుల ఏర్పాటు, నిర్వహణకు మహిళా సంఘాలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడి వచ్చే నెలాఖరుకు దాదాపు 1 వేయి ఇండ్లు పూర్తి కానున్నాయని, మిగతావి పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రేషన్ కార్డుదారులకు చౌక ధరలు దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ జిల్లాలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్యరంగంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులను ఏర్పాటు చేసి వైద్య సేవలు మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంపొందించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెల నుండి పెన్షన్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను సరిదిద్దుతూ రాష్ట్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ పూర్తి అయిన స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అతికించాలని, ఫారాల పూరణ, సమర్పణపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# మళ్లీ మొదటికొచ్చిన పశ్చిమసియా !

ట్రంప్ ప్రంపచానికి పట్టిన పీడలాగా తయారయ్యాడు. అటు దేశ ప్రజలకు, ఇటు ప్రపంచ ప్రజలకు ఎప్పడీ పీడ విరగడ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. శాంతి చర్చల అనంతరం ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ఇరాన్‌పై మళ్లీ దాడులు చేయడంతో పశ్చిమాసియాను మళ్లీ యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు, చర్యలకు పొంతన లేకుండ ఆపోయింది. దీంతో మళ్లీ యుద్ధం వస్తుందా అన్న భయంలో అనేక దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇకపోతే ఇటలీవల చేసుకున్న ఒప్పందాన్ని కూడా ట్రంప్ ఖాతరు చేయలేదు. దీంతో అమెరికా, ఇరాన్ మధ్య అవగాహన ఒప్పందానికి పురిట్లోనే గండిపడింది. శనివారం మొదలైన పరస్పర దాడులు ఆదివారం మరింత ఉధృతం కావడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చిందా అన్న ఆందోళన కలుగుతోంది. దాడులు ఆపకుంటే ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోమారు హెచ్చరించగా... తమ జోలికి వస్తే అమెరికాకు నరకం చూపిస్తామంటూ ఇరాన్ కూడా అంతేదీటుగా స్పందించింది. దీనితో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. హోర్ముజ్ జలసంధిలో తమ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రయాణిస్తోందంటూ ఎవర్ లఫ్లీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్ డ్రోన్ దాడి చేయడంతో ఉద్రిక్తత మొదలైంది. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందంటూ.. శనివారం హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఇరాన్‌లోని లక్ష్యాలపై అమెరికా యుద్ధ విమానాలతో దాడులు చేసింది.

దీనితో గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపైకి ఇరాన్ డ్రోన్లు క్షిపణులను ప్రయోగించింది. అమెరికా దాడులపై ఇరాన్ దీటుగా స్పందించింది. కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. కువైట్‌లోని అలీ అల్ సలేం వైమానిక స్థావరం, బహ్రెయిన్ పోర్ట్ సల్మాన్ వద్ద ఉన్న అమెరికా ఐదో నావికాదళ స్థావరం సహా ఎనిమిది కీలక సైనిక కేంద్రాలను ధ్వంసం చేశామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) పేర్కొంది. అమెరికా చేసే ఎలాంటి దాడులకైనా మా స్పందన అత్యంత విధ్వంసకరంగా ఉంటుందని హెచ్చరించింది. కాగా, తమ దేశంవైపు వస్తున్న క్షిపణులు, డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలతో విజయవంతంగా అడ్డుకుంటున్నామని కువైట్ ప్రకటించింది. అయితే హోర్ముజ్ జలసంధిలో పనామా జెండాతో ప్రయాణిస్తున్న భారీ చమురు ట్యాంకర్ నౌక 'కికు'పై శనివారం రాత్రి దాడి జరిగింది. ఇది ఇరాన్ పనేనంటూ అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం తెల్లవారుజామున పర్షియన్ గల్ఫ్‌లోని ఇరాన్ దీవి 'ఖెష్మ్'పై, హోర్ముజ్ జలసంధి సమీపతీరంలోని సిరిక్, బందర్ ఈ లెంగే నగరాల్లో 10 ప్రాంతాలపై భారీస్థాయిలో దాడులు చేసింది. ఇరాన్ నిఘా, కమ్యూనికేషన్ వ్యవస్థలు, గగనతల రక్షణ వ్యవస్థలు, డ్రోన్లు, సముద్ర మందుపాతరల నిల్వ కేంద్రాలను ధ్వంసం చేసినట్టు ప్రకటించింది. ఈ దాడులకు సంబంధించి 38 సెకన్ల వీడియోను విడుదల చేసింది. పరస్పర దాడు లు కొనసాగుతున్నా హోర్ముజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయని.. అమెరికా నౌకాదళం పూర్తి అప్రమత్తత ఉందని పేర్కొంది. అమెరికా, ఇరాన్ చర్చలకు మధ్యవర్తిగా ఉన్న పాకిస్థాన్.. తాజా ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. దీనిపై పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఇరుదేశాల ప్రతినిధులను సంప్రదించారు. కాల్పుల విరమణ, అవగాహన ఒప్పందానికి కట్టుబడి ఉండాలని కరారు. ఇక యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధానం చీఫ్ కాజా కల్లాస్, బహ్రెయిన్ విదేశాంగ మంత్రి రషీద్ కూడా ఇషాక్‌దార్‌తో మాట్లాడారు. కాగా కువైట్, బహ్రెయిన్‌లపై ఇరాన్ దాడులను గల్ఫ్ దేశాల కూటమి 'గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)' ఖండించింది. వెంటనే దాడులు ఆపాలని విజ్ఞప్తి చేసింది. అమెరికా చేసే ప్రతీ దాడికీ తమ ప్రతిదాడి ఉంటుందని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. కాల్పుల విరమణను అమెరికాయే ఉల్లంఘిస్తోందని, ఇది ఇలాగే కొనసాగితే శాంతి ఒప్పందం కోసం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలన్నీ నిలిచిపోతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐఆర్‌జీసీ నావికాదళ కమాండర్ ప్రకటన చేశారు. గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఇరాన్ మళ్లీ కాల్పు ల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో మా సైన్యం దాడులు చేయాల్సి వచ్చింది. ఇరాన్ ఎప్పటికీ పాఠం నేర్చుకునేలా కనిపించడంలేదు. మా సహనానికి హద్దు అంటూ ఉంటుంది. అది దాటితే మేం సైన్యంతోనే పని పూర్తి చేయాల్సి వస్తుంది. అదే జరిగితే ఇక ఇరాన్ అనే దేశమే ఉండదని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.విదేశాల నుంచి భారత్‌కు సరుకు రవాణా చేస్తున్న ఏడు కార్గో నౌకలు గత మూడు రోజుల్లో హోర్ముజ్ జలసంధిని దాటాయి. వీటిలో 65 వేల టన్నుల రసాయన ఎరువులు తీసుకొస్తున్న



రెండు నౌకలు శనివారం ఈ మార్గం గుండా వచ్చాయి. అంతకుముందు రోజు లక్ష టన్నులకు పైగా ముడి చమురుతో 'దేశ్ సురక్ష' ట్యాంకర్, 18,732 టన్నుల సరుకుతో 'ప్రభు పార్వతి' నౌక ఇదే మార్గం గుండా భారత్‌కు వచ్చాయి. ఇవిగాక మరో రెండు విదేశీ నౌకలు ఇదే మార్గంలో ప్రయాణించాయి. హోర్ముజ్ ద్వారా భారత్‌కు రావాల్సిన మరో 15కు పైగా నౌకలు తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో పర్షియన్ గల్ఫ్‌లో వేచి ఉన్నాయి. వీటిలో భారతీయ జెండా గల 10 నౌకలు ఉన్నాయి. వాటిలో నాలుగు ఎరువులను, మరొకటి ఇంధనాన్ని తీసుకురానున్నాయి. ఇప్పుడు ఉద్రిక్తతల కారణంగా పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళన కలుగుతోంది.

# అంకితభావంతో, క్రమశిక్షణతో, నిజాయితీ సేవలకు నిలువుటద్దం.. ప్రకాష్ రావు.....

**– జిల్లా పరిశ్రమల అధికారిగా ఆ శాఖకు వన్నెతెచ్చిన వ్యక్తి.....**

**– పదవీ విరమణ మీ జీవితంలో,కొత్త ఆనందాలకు, అనుభవాలకు నాంది పలకాలి....**

**– జిల్లా పరిశ్రమల అధికారిగా పదవి విరమణ పొందుతున్న రాయల ప్రకాష్ రావు సన్మాన కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమాసింగ్ వెల్లడి....**

**– జిల్లా పరిశ్రమల అధికారిని ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, అధికారులు....**

**– జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

మెదక్ /కొల్చారం జూన్ 30(అక్షర కలం):–



అంకిత భావంతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ జిల్లా పరిశ్రమల శాఖకు వన్నెతెచ్చిన వ్యక్తిగా ఆయన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు.మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 30 సంవత్సరాల సుదీర్ఘకాలం పనిచేసి జిల్లా పరిశ్రమల అధికారిగా పదవీ విరమణ పొందుతున్న రాయల ప్రకాష్ రావు సన్మాన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపదవీ విరమణ(రిటైర్మెంట్ )అనేది జీవితంలో ఒక గొప్ప ఘట్టం. వారి సుదీర్ఘమైన శ్రమను, అనుభవాన్ని గుర్తించి అభినందించడానికి కొన్ని అద్భుతమైన వేదికగా నిలుస్తుంది అన్నారు. ప్రభుత్వ సేవలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారిగా ఉద్యోగి పాత్ర ఎంతో విలువైనదని, పదవీ విరమణ పొందిన జిల్లా పరిశ్రమల అధికారి తమ విధి నిర్వహణలో నిష్కళంకమైన సేవలు, కర్తవ్యనిష్ఠ, మానవీయ విలువలను చాటుతూ పరిశ్రమల శాఖ ప్రతిష్ఠను పెంపొందించారని ప్రశంసించారు. ఉద్యోగ జీవితం ముగిసినా సమాజానికి వారి అనుభవం, సేవా భావం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు అనంతరం బంధువులు, జిల్లా పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు, స్నేహితులు, పూల బొకే శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి: పోలీసు, రెవిన్యూ అధికారులు :

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,30)



జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ,ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుందని, నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యశీగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

# 36 ఏళ్ల అక్షరయజ్ఞానికి ముగింపు

**వేలాది జీవితాల్లో వెలుగులు నింపిన సుధారాణికి ఘన వీడ్కోలు**

**ఉద్యోగానికి వీడ్కోలు... విలువలకు కాదు**

**పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో నేడు పదవీ విరమణ సన్మానం**

గండీడ్, జూన్ 30 (అక్షర కలం):

ఉపాధ్యాయుడు బోధించేది పాఠాలనే కాదు... జీవితాన్ని తీర్చిదిద్దే విలువలను కూడా. అలాంటి విలువలతో కూడిన విద్యాబోధనను జీవిత ధ్యేయంగా ఎంచుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సుధారాణి 36 ఏళ్ల సుదీర్ఘ విద్యాసేవకు మంగళవారం తెరపడుతోంది. మూడు దశాబ్దాలకు పైగా వేలాది మంది విద్యార్థులకు అక్షరజ్ఞానంతో పాటు క్రమశిక్షణ, నిజాయితీ, మానవతా విలువలను బోధించిన ఆమెకు గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా పదవీ విరమణ సన్మానం నిర్వహించనున్నారు. పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.

1989లో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన సుధారాణి



ఉద్యోగాన్ని కేవలం ఉపాధిగా కాకుండా సమాజ నిర్మాణానికి బాధ్యతగా భావించారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచడంతో పాటు బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేశారు. పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సమయపాలన, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తి వంటి విలువలను ప్రతి విద్యార్థిలో నాటేందుకు శ్రమించారు.

**విద్యార్థుల విజయాల్లో గురువు ముద్ర**

సుధారాణి వద్ద చదువుకున్న విద్యార్థులు నేడు ప్రభుత్వ, ప్రైవేట్, వైద్య, విద్య, పోలీసు, సాంకేతిక రంగాల్లో ఉన్నత స్థానాల్లో సేవలందిస్తున్నారు. తమ జీవిత విజయాలకు ఆమె చూపిన మార్గదర్శకత్వమే పునాదిగా నిలిచిందని పూర్వ విద్యార్థులు గర్వంగా గుర్తుచేసుకుంటున్నారు. "టీచర్ చెప్పిన ఒక్క మాటే మా జీవితాన్ని మార్చింది" అంటూ పలువురు భావోద్వేగానికి లోనవుతున్నారు.

**పాఠశాల అభివృద్ధికి విశేష సేవలు**

తరగతి గదిలో బోధనతో పాటు పాఠశాల అభివృద్ధిలోనూ సుధారాణి కీలక పాత్ర పోషించారు. విద్యార్థుల హాజరు పెంపు, పరిశుభ్రత, పచ్చదనం, విజ్ఞాన ప్రదర్శనలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ పండుగల నిర్వహణలో ముందుండి పనిచేశారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడం ద్వారా సహచర ఉపాధ్యాయులకు సైతం ఆదర్శంగా నిలిచారు.

**నేడు ఘన సన్మానం**

కొమిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే పదవీ విరమణ కార్యక్రమంలో సుధారాణిని శాలువా, జ్ఞాపికలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించనున్నారు. పూర్వ విద్యార్థులు తమ గురువుతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ప్రత్యేకంగా సన్మానించనున్నారు. గ్రామస్థులు కూడా ఆమె సేవలను కొనియాడేందుకు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.

**ఉద్యోగానికి ముగింపు... సేవకు కాదు**

ప్రభుత్వ ఉద్యోగానికి పదవీ విరమణ ఉన్నా సమాజ సేవకు లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇకపై కూడా విద్యా, సామాజిక సేవా కార్యక్రమాల్లో సుధారాణి చురుకుగా పాల్గొని యువతకు మార్గదర్శకురాలిగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారు. మూడు దశాబ్దాలకు పైగా వెలిగించిన ఆమె అక్షరదీపం ఇంకా ఎన్నో తరాలకు వెలుగునిస్తూనే ఉంటుందని పూర్వ విద్యార్థులు, సహచరులు, గ్రామస్థులు ఏకగ్రీవంగా కొనియాడుతున్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో. ఐటిడిఎ,పిఓ, బి.రాహుల్,కిసన్మానం .

అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్టుఆఫీసర్.బి.రాహుల్,నికలిసి,ప్రతిష్టాత్మకమైనటువంటి దేశంలోనే అత్యుత్తమప్రాజెక్టుఆఫీసర్.గా"జాతీయగౌరవంగుర్తింపు"పొంది న ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్,నిసన్మానించినారు. ప్రభుత్వ పథకాలనుసమర్ధవంతంగా గిరిజనప్రాంతంలోఅమలుపర్చినందుకుట్రైబల్.వెల్ఫేర్.మ్యూజి



యంస్థాపించినందుకు,విద్యాశాఖలో,వైద్యశాఖలోవినూత్నమైనట ువంటిపథకాలనుఅమలుపర్చినందుకు,వారికిగుర్తింపురావడంగ ర్వకారణం,గిరిజనసంక్షేమం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీనిర్వహించినఅంధత్వనివారణ,కేన్సర్.నివారణశిబిరాలను నిర్వహించుటకు పీవో. సహాయసహకారా లవలనరెండువేలఐదువందలమందికి కంటి ఆపరేషన్లునాలుగు వందల మందికికేన్సర్.నిర్ధారణపరీక్షలునిర్వహించడం వలనఅందరికీకంటిచూపు మెరుగుపడిందని,వైద్యసేవలుమెరుగుపడినాయనిరెడ్.క్రాస్.జిల ్లాకన్వీనర్.డా,,ఎస్.ఎల్.కాంతారావు,తెలిపినారు.గిరిజనప్రాంత ంలోవైద్యసదుపాయాలువిస్తృతపర్చుటకుగౌరవనీయగవర్నర్.శి వప్రతాప్.శుక్లా,ఆదేశాలతో సెక్రటరీటుగవర్నర్.దానకిషోర్, రాష్ట్రఐఆర్సిఎస్.కార్యదర్శిఎ.శ్రీరాములు,సూచనలతో ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ అంకిత్,ఐఏఎస్.అడిషనల్ డైరెక్టర్ డి.వేణుగోపాల్,పాల్వంచలో రెడ్ క్రాస్ సంస్థభవననిర్మాణానికి0.10 జిటిఎస్ స్థలాన్ని కేటాయించినారని, ఈ స్థలం నందు ప్రత్యేక వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని,అందులోఉచిత కేన్సర్ నిర్ధారణ,ఉచిత దయాలసిస్ సెంటర్,బ్లడ్.బ్యాంక్ఏర్పాటుచేయాలని దీని వలన గిరిజన సంక్షేమం, వైద్యసదుపాయలువిస్తృతపరచాలని కోరగా,ప్రాజెక్టు ఆఫీసర్ వెంటనే స్పందించితగుచర్యలుచేపడతామని తెలపగా,వారికి రెడ్ క్రాస్ తరపున డా,,ఎస్.ఎల్.కాంతారావు,ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో డా,,ఎస్.ఎల్.కాంతారావు,జిల్లా కో–ఆర్డినేటర్,డా,,యం.వి.కోటిరెడ్డి, డా,,భాను ప్రసాద్,రొటేరియన్ కె. అబ్రహాం,లయన్ గాదె.మాధవరెడ్డి, లయన్.చావా.లక్ష్మీనారాయణ,డా,,పి.రాజశేఖర్,లయన్.వై.సూ ర్యనారాయణ,రొటేరియన్.జి,రాజారెడ్డి, .కామేశ్వరరావు,ఆదినారాయణ,తదితరులుపాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**


మందమర్రి, జూన్ 30 అక్షర కలం:

మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం పట్టణ మున్సిపల్ పరిధిలోని చత్లపూర్ గ్రామంలో గల డంపింగ్ యార్డును మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, ఇతర అధికారులతో కలిసి సందర్శించి డంపింగ్ యార్డ్, ఘన వ్యర్థాల నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిరోజు తడి, పొడి చెత్తను ఇంటింటి నుండి తప్పనిసరిగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, వ్యర్థాల నిర్వహణలో మెరుగైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి ఇటీవల అకౌంట్స్ విభాగంలో పొంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, కార్యాలయ భద్రత, నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యాలయ ఆవరణలో మీ–సేవ కేంద్రాన్ని సందర్శించి సేవలు పొందుతున్న ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ సేవలు నిమిత్తం మీ సేవా కేంద్రానికి వచ్చే ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ వసంత్, పర్యావరణ ఇంజనీర్ గోపికృష్ణ, రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# మెస్సీ పేరు వినగానే అసహనం!



ఫిఫా వరల్డ్ కప్ 2026లో పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో సరికొత్త రికార్డులతో దూసుకుపోతున్నాడు. ఉజ్బెకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ 5–0 తేడాతో ఘనవిజయం సాధించగా.. రొనాల్డో రెండు అద్భుతమైన గోల్స్ చేశాడు. ఈ గోల్స్‌తో ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్స్ చేసిన ప్రపంచంలోనే ఏకైక ఆటగాడిగా క్రిస్టియానో రొనాల్డో చరిత్ర సృష్టించాడు. అంతే కాకుండా వరల్డ్ కప్‌లలో పోర్చుగల్ తరఫున అత్యధిక గోల్స్ (10) చేసిన ఆటగాడిగా కూడా రికార్డు సాధించాడు. అయితే ఈ చారిత్రాత్మక విజయం తర్వాత మీడియా సమావేశంలో చోటుచేసుకున్న ఓ సంఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.మ్యాచ్ ముగిసిన అనంతరం 'మిక్స్‌డ్ జోన్' ఇంటర్వ్యూలో క్రిస్టియానో రొనాల్డో మీడియాతో మాట్లాడుతుండగా.. ఒక స్పానిష్ జర్నలిస్ట్ అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ, కిలియన్ ఎంబాపేల గురించి ప్రశ్నించడం ప్రారంభించారు. అయితే ఆ ప్రశ్న పూర్తిగా ముగియక ముందే రొనాల్డో తీవ్ర అసహనానికి గురయ్యారు. జర్నలిస్ట్ వైపు నుంచి ముఖం తిప్పేసుకుని, పక్కనే ఉన్న మరో రిపోర్టర్ వైపు సైగ చేస్తూ తదుపరి ప్రశ్న అడగాలని కోరాడు. దీంతో సదరు రిపోర్టర్ తన ప్రశ్నను మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. నాకౌట్ రౌండ్‌లో పోర్చుగల్, అర్జెంటీనా జట్లు తలపడే అవకాశం ఉందనే అంశంపై జర్నలిస్టులు ప్రశ్నించగా.. రొనాల్డో కొంతమేర స్పందించాడు. "దీనికి ఏం సమాధానం చెప్పాలో నాకు తెలియడం లేదు. ఈ ప్రశ్నకు పెద్దగా అర్థం లేదు, కానీ ఒకవేళ ఆ మ్యాచ్ జరిగితే మాత్రం చాలా అద్భుతంగా ఉంటుంది" అని రొనాల్డో అన్నాడు. అయితే ఆ తర్వాత కూడా జర్నలిస్టులు మెస్సీ చేసిన గోల్స్ గురించి పదే పదే ప్రశ్నించడంతో రొనాల్డోకు కోపం నశాలానికి అంటింది. "నాకు ఇతరుల గురించి ఎలాంటి పట్టింపు లేదు, అక్కడ ఎంబాపే కూడా గోల్స్ చేశాడు" అని కోపంగా సమాధానమిస్తూ ఇంటర్వ్యూ మధ్యలోనే అక్కడి నుంచి వెళ్లిపోయాడు. క్రిస్టియానో రొనాల్డో, లియోనెల్ మెస్సీల మధ్య మైదానంలో ఉన్న పంతం, పోటీ ఈనాటిది కాదు. గత రెండు దశాబ్దాలుగా వీరిద్దరిలో అత్యుత్తమ ఆటగాడు ఎవరనే అంశంపై ఫుట్‌బాల్ ప్రపంచంలో నిరంతరం చర్చ జరుగుతూనే ఉంది. ముఖ్యంగా 2009 నుంచి 2018 మధ్య కాలంలో రొనాల్డో రియల్ మాడ్రిడ్‌కు, మెస్సీ బార్సిలోనా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ స్పానిష్ లీగ్ 'లా లిగా'లో ఆడినప్పుడు వీరి మధ్య పోటీ పీక్స్‌కు చేరింది. ఇప్పటికీ వీరిద్దరి అభిమానులు సామాజిక మాధ్యమాలలో ఒకరినొకరు ట్రోల్ చేసుకుంటూనే ఉంటారు. రొనాల్డో తాజా ప్రవర్తనతో మైదానం వెలుపల కూడా వీరి మధ్య ఉన్న రైవల్రీ మరోసారి స్పష్టమైంది.



# సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి నూర్ అహ్మద్


ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే ఆటగాళ్ల బదిలీల వ్యవహారం క్రికెట్ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ పదవి నుంచి తప్పుకున్న రిషబ్ పంత్ తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్‌కు వెళ్తుండటం.. బదులుగా కుల్దీప్ యాదవ్ లక్నో జట్టులోకి వస్తున్నాడనే వార్తలతో ట్రేడింగ్ మార్కెట్ ఇప్పటికే వేడెక్కింది. ఈ క్రమంలోనే సీఎస్కే స్టార్ స్పిన్నర్ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన నూర్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి ట్రేడ్ చేయబోతున్నారంటూ ఎక్స్ వేదికగా ఓ వార్త తెగ వైరల్ అవుతోంది. వైరల్ అవుతున్న సోషల్ మీడియా పోస్టుల ప్రకారం.. సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం తమ జట్టులోకి ఓ మంచి స్పిన్నర్‌ను తీసుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే సీఎస్కే స్పిన్నర్ నూర్ అహ్మద్ ప్రదర్శన పట్ల ఆరెంజ్ ఆర్మీ యాజమాన్యం ఎంతో నమ్మకంతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# 15మందితో టీమిండియా వన్డే ప్రపంచకప్ 2027 స్క్వాడ్..

వన్డే ప్రపంచకప్ 2027 లక్ష్యంగా టీమిండియా ఇప్పటి నుంచే సరికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. త్వరలో ఇంగ్లాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం ప్రకటించిన జట్టును పరిశీలిస్తే.. రాబోయే ప్రపంచకప్‌లో భారత్ తరఫున బరిలోకి దిగే 15 మంది ఆటగాళ్లు ఎవరనేదానిపై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, సెలెక్టర్లు ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇంగ్లాండ్ పర్యటన కోసం బలిష్టమైన వన్డే జట్టును ప్రకటించింది. జూలై 19 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కేవలం ద్వైపాక్షిక సమరం మాత్రమే కాదు.. రాబోయే 2027 వన్డే ప్రపంచకప్‌నకు పునాది అని విశ్లేషకులు భావిస్తున్నారు. జట్టులో సీనియర్ల పునరాగమనం, కుర్రాళ్ళకు దక్కిన అవకాశాలను బట్టి చూస్తే, రాబోయే నాలుగేళ్ల పాటు వన్డేల్లో కొనసాగే కోర్ టీమ్ ఇదేనని స్పష్టమవుతోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో సెలెక్షన్ కమిటీ దీర్ఘకాలిక ప్రణాళికతోనే ఈ అడుగులు వేసింది. ఈ సిరీస్ కోసం భారత జట్టులోకి రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ తిరిగి వచ్చారు. అయితే, అఫ్గానిస్తాన్‌తో జరిగిన వన్డేలో కేవలం 86 బంతుల్లో 110 పరుగులతో అద్భుత శతకం బాదిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ జట్టులో చోటు దక్కకపోవడం గమనార్హం. జైస్వాల్ స్థానంలోనే కోహ్లీ జట్టులోకి వచ్చారు. వీరితో పాటు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కూడా జట్టులోకి తిరిగొచ్చారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# వెండితెరపైకి వస్తోన్న మిర్జాపూర్

అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.


# ఆదర్శ కుటుంబం ఆలస్యం అవుతోందా ?

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న క్రేజీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47. సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు ఇటీవల వార్తలు వినిపించాయి. కానీ పరిస్థితులు చూస్తుంటే అందుకు అనుగుణంగా లేవు అనే టాక్ వినిపిస్తోంది. ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఈ సినిమా విడుదలపై ఒక షాకింగ్ గాసిప్ గట్టిగా వినిపిస్తోంది. ఈ మోస్ట్ అవేటెడ్ మూవీ అనుకున్న సమయానికి రావడం లేదని వాయిదా పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని టాక్ నడుస్తోంది. ఈ సినిమా షూటింగ్ లో కొన్ని అవాంతరాలు ఎదురయ్యాయని, కొన్ని సీన్స్ రీ షూట్ చేస్తున్నారని అక్టోబర్ 2లు షూటింగ్ ఫినిష్ అయ్యే అవకాశం లేదని టాక్. ఒకవేళ ఈ అక్టోబర్ లాంగ్ వీకెండ్ డేట్‌ను గనుక మేకర్స్ మిస్ చేసుకుంటే.. ఆ తర్వాత ఈ ఏడాదిలో సరైన విండో దొరకడం కష్టమేనని ఇండస్ట్రీ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే జరిగితే, 'ఎకె 47' చిత్రాన్ని ఏకంగా 2027 సమ్మర్ సీజన్‌కు మాత్రమే పోస్ట్‌పోన్ చేసే అవకాశాలు ఉన్నట్లు గట్టిగా ప్రచారం సాగుతోంది. అయితే ఈ గాసిప్స్ పై ప్రొడక్షన్ హౌస్ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు అలాగే ఖండించలేదు. దీంతో వెంకీ ఫ్యాన్స్ కాస్త కంగారు పడుతున్నారు. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్ అనుకున్న సమయానికే వస్తుందా లేదా లాంగ్ డిలే అవుతుందా అనేది తెలియాలంటే మేకర్స్ క్లారిటీ ఇచ్చే వరకు వేచి చూడాల్సిందే.




# వారసత్వం ఉన్నా...కష్టపడితేనే ఫలితం

సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ.. ప్రేక్షకులు ఎప్పుడూ నటుడి నటను చూసే ఆదరిస్తారని రామ్ చరణ్ అన్నారు. తాజాగా ఆయన 'రిపబ్లిక్ సమ్మిట్'లో పాల్గొని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బిజినెస్ భాషలో చెప్పాలంటే.. 'పెద్ది' సినిమా తన కెరీర్‌కు బెస్ట్ 'స్టార్టప్' లాంటిదని వెల్లడించారు. నా చిన్నప్పుడు దర్శకులు, నిర్మాతలు 'మీ నాన్న కంటే బాగా చేయాలి' అని చెప్పినప్పుడు బాధ్యతగా అనిపించేది. నేను ఆ ఒత్తిడిని పెద్దగా పట్టించుకోలేదు. మా నాన్న ఇంట్లో సరదాగా ఉంటారు. మా డైనింగ్ టేబుల్ మీద సినిమా చర్చలు, స్టార్డమ్ ముచ్చట్లు ఎప్పుడూ రానిచ్చేవారు కాదు. సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రావడం వల్ల త్వరగా ఒక మంచి వేదిక దొరుకుతుందనేది నిజమే.. కానీ, ప్రేక్షకులు మనల్ని ఎవరి వారసుడు అని చూడరు.. మొదటి సినిమా తర్వాత కేవలం మన కష్టం, నిజాయతీ మాత్రమే చూస్తారు. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఆయన నాకు ఎప్పుడూ నటన పరంగా ఫీడ్‌బ్యాక్ ఇవ్వలేదు. నన్ను వేలు పట్టి నడిపించలేదు. కానీ క్రమశిక్షణ విషయంలో ఆయనే నాకు స్ఫూర్తి అని చెప్పారు. ఓటీటీల ట్రెండ్ గురించి మాట్లాడుతూ.. థియేటర్లు, ఓటీటీలు రెండూ ఒకదానికొకటి సాయం చేసుకుంటూ ముందుకు సాగాలి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన సర్పంచ్



అక్షర కలం, చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామ సర్పంచ్ ఎర్ర కవిత సైదులు,పెళ్లిరోజు సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ని హైదరాబాదులోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ నేపథ్యంలో సర్పంచ్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అభివృద్ధి చెందని,ఎమ్మెల్యే తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలతో ఎంతో మంది పేద ప్రజలను ఆరోగ్యపరంగాను, ఆర్థికంగాను ఆదుకుంటున్నారని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సర్పంచ్ కి శాలువా కప్పి సన్మానం చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎర్ర కార్తీక్,పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు, పాల్గొన్నారు.

## కళాశాలల బందు విజయవంతం



అక్షరకలం నల్గొండ

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని అన్ని కళాశాలల బంద్ విజయవంతంగా ముగిసిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. విద్యార్థుల్లో గందరగోళం సృష్టిస్తున్న జీవో నెం. 8, 9లను వెంటనే రద్దు చేయాలి. బకాయిల వల్ల కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉద్యోగ, ఉన్నత విద్యా అవకాశాలు కోల్పోతున్నారు, ఈ సమస్యను పరిష్కరించాలనీ, అంతేకాకుండా గురుకుల పాఠశాలలు, కళాశాలలకు సొంత భవనాలను నిర్మించాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, జూలై మొదటి వారంలో హైదరాబాద్‌లో 5 లక్షల మంది విద్యార్థులతో భారీ ఉద్యమం చేపడతామని జనార్దన్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు సతీష్, విద్యార్థి సంఘ నాయకులు కొంపల్లి రామన్న గౌడ్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి --- సిపిఎం డిమాండ్

అక్షరకలం నల్గొండ

నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ



కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడేందుకు అదనపు తరగతి గదులు నిర్మించి, మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మర్రిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 2023లో 'మన ఊరి మనబడి' కింద నిధులు కేటాయించినా, అవి సరిపోక డైనింగ్ హాల్ నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది. వర్షం వస్తే మైదానం బురదమయంగా మారుతోంది. ఖాళీగా ఉన్న స్వీపర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలి.?చర్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల... ఇక్కడ సోషల్ టీచర్ పోస్టు



ఖాళీగా ఉంది. కంప్యూటర్లు ఉన్నా సైన్స్ ల్యాబ్, దానికి సంబంధించిన ఫ్యాకల్టీ లేదు. జాతీయ రహదారి దాటేందుకు విద్యార్థుల కోసం ఎస్కలేటర్ నిర్మించాలి. బోధనేతర సిబ్బంది కొరత..పట్టణంలోని ఏ పాఠశాలలోనూ బోధనేతర సిబ్బంది లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వెంటనే సిబ్బందిని నియమించాలి. పాఠశాలల సమస్యలపై సర్వే నివేదికను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అందజేస్తామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అద్దంకి నరసింహ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఎండి. సర్దార్ అలీ, గంజి రాజేష్, మిరియాల శ్రీవాణి పాల్గొన్నారు.

# హామీలు కోటలు దాటాయి.. ఆచరణ గడప దాటలేదు.!

### వసతి గృహ విద్యార్థులపై సర్కార్ 'సవతి తల్లి' ప్రేమ

### బడి తెరిచి 15 రోజులైనా అందని నోటు పుస్తకాలు, యూనిఫామ్స్

### తాటికమ్మలపై అక్షరాలు రాస్తూ ఎస్ఎఫ్ఐ వినూత్న నిరసన

### మిర్యాలగూడ ఆర్డీవో ఆఫీస్ ముందు విద్యార్థుల బైఠాయింపు

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లోని నిరుపేద విద్యార్థులకు కనీసం నోటు పుస్తకాలు కూడా పంపిణీ చేయకపోవడంపై విద్యార్థి లోకం భగ్గుమంది. ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ ) మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు మంగళవారం భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. విద్యార్థులు చేతుల్లో తాటికమ్మలు పట్టుకుని, వాటిపై అక్షరాలు రాస్తూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వినూత్నంగా ఎండగట్టారు.

**-టెండర్లు లేవు.. కిట్లు రావు...**

ఈ ధర్నానుద్దేశించి ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే తొమ్మిది



రకాల వస్తువులతో కూడిన 'రేవంత్ రెడ్డి కిట్లు' (పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫాం, సాక్స్, షూ, బెడ్ షీట్ తదితరాలు) ఇస్తామని నమ్మబలికిన ప్రభుత్వం.. తీరా బడులు తెరిచాక విద్యార్థులను నట్టేట ముంచిందని విమర్శించారు. కనీసం బట్టలు, నోటు పుస్తకాలకు సంబంధించి ఇప్పటివరకు టెండర్లు కూడా పిలవకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమన్నారు.

**నల్గొండ జిల్లాలో విద్యార్థుల దుస్థితి...**

జిల్లా లో 30 ప్రీ మెట్రిక్ గిరిజన సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయి. అందులో సుమారు 5,600 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాల కోసం ఎదురుచూస్తున్నారని, 45 ప్రీ మెట్రిక్ ఎస్సీ వసతి గృహాలు ఉండగా అందులో వసతి పొందుతున్న 3500 మంది విద్యార్థులకు నేటికి దుస్తులు అందలేదని, 25 బీసీ ప్రీ మెట్రిక్ వసతి గృహాలు ఉండగా 3,800 విద్యార్థుల వసతి పొందుతుండగా వీరెవరికి నేటి కి నోటు పుస్తకాలు, దుస్తులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**--తల్లిదండ్రులపై ఆర్థిక భారం...**

క్లాస్ రూముల్లో ఉపాధ్యాయులు పాఠాలు చెబుతుంటే.. చేతుల్లో నోటు పుస్తకాలు లేక పేద విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. దిక్కుతోచని స్థితిలో విద్యార్థులు తమ తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి, అప్పులు చేసైనా బయట మార్కెట్‌లో డబ్బులు పెట్టి పుస్తకాలు కొనుక్కోవాల్సిన దుస్థితి రాష్ట్రంలో దాపురించిందని మండిపడ్డారు. పేదలకు ఉచిత విద్య అందిస్తామన్న పాలకుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప ఆచరణలో గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు.

**రాష్ట్రవ్యాప్త ఉద్యమం...**

ముఖ్యమంత్రి, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల మంత్రులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన వసతి గృహ విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యా సామాగ్రిని సరఫరా చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఏకం చేసి జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్, నాయకులు పుట్ట సంపత్, బన్నీ, అజయ్, కల్పన, రాధిక, కళ్యాణి, స్పందన, శిరీష, కావ్య, వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలి

-తల్పునూర్ గ్రామపంచాయతీని సందర్శించిన

-అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్

వనపర్తి జూన్ 30 ప్రతినిధి అక్షర కలం వై రమేష్,



జిల్లాలో గ్రామాల్లో అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు.
మంగళవారం రేవల్లి మండలం తల్పునూర్ గ్రామపంచాయతీని సందర్శించిన ఆయన, గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న విలేజ్ ఆర్గనైజేషన్ (వీఓ) భవన పనులను తనిఖీ చేసి, పనుల పురోగతిపై ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.అనంతరం గ్రామంలో చేపట్టాల్సిన వన మహోత్సవం, మొక్కల పెంపకం కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, పనులను వేగవంతం చేసి లబ్ధిదారులకు సకాలంలో ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేసిన ఆయన, ఎంపీడబ్ల్యూ సిబ్బందికి వేతనాల చెల్లింపు పరిస్థితిని సమీక్షించి, పరిపాలనా వ్యవహారాలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డి ఓ ఉమాదేవి, గ్రామ సర్పంచ్, మండల పంచాయతీ అధికారి ఎంపీఓ పంచాయతీ కార్యదర్శి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత.

### రైతు భరోసా సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యతనిస్తుందని, అందులో భాగంగానే ఇటీవల విత్తనమేళాలు నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం హైదరాబాదు నుంచి ప్రతి రైతుకు ఎకరానికి రూ.12000 పంట పెట్టుబడి సాయంను వారి ఖాతాల్లో జమ చేసే రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని గద్వాల మండలం చేనుగోనుపల్లి గ్రామ రైతువేదికలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రైతులతో కలిసి టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, పలు శాఖల ఉన్నతాధికారులు హైదరాబాద్ నుంచి రైతు భరోసా కార్యక్రమంలో తమ ప్రసంగాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మమ్మ, పిఏసిఎస్ చైర్మన్ సుభాన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఏవో ప్రతాప్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, నేతలు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## -జానపద కళాకారుల సంఘం డివిజన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

-నూతన అధ్యక్షులుగా కృష్ణయ్య గౌడ్

-ప్రధాన కార్యదర్శిగా: డా. మావిళ్ళ శేఖర్ మాస్టర్

అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి :



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం లో జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అంతరించిపోతున్న కలలని ప్రాణం పోసి మన సంస్కృతి సాంప్రదాయాలను వెలిగెత్తి చాటేశీదుకు, కల కల కోసం కాదు ప్రజల కోసం, ప్రజా చైతన్యం కోసం అని నిరూపిస్తూ కళాకారులని ప్రోత్సహించడం జరిగింది. అనంతరం నూతన డివిజన్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మరియు ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందచేయడం జరిగింది. జానపద కళల పరిరక్షణ, కళాకారుల సంక్షేమం, కళలకు మరింత గుర్తింపు తీసుకురావాలనే సంకల్పంతో నూతన డివిజన్ కమిటీని పనిచేయాలని కోరారు. అదేవిధంగా నూతనంగా కమిటీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి నాయకత్వంలో జానపద కళాకారుల అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు."జానపద కళల పరిరక్షణే మన లక్ష్యం,కళాకారుల ఐక్యతే మన బలం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అనేకమంది కళాకారులు పాల్గొని విజయవంతం చేశారు.

## బైక్‌ను ఢీకొన్న బొలెరో వాహనం

### ప్రమాదంతో తల్లి మృతి..కొడుకు గాయాలు

హైదరాబాద్,

:నగరంలోని దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విషాదం నెలకొంది. కన్న కొడుకు కళ్ల ముందే తల్లి దుర్మరణం చెందింది. మంగళవారం ఉదయం బహుదూర్ పల్లి గ్రామం మెయిన్ రోడ్‌పై మద్యం మత్తులో బొలెరో డ్రైవర్ బీభత్సం సృష్టించాడు. బైక్‌పై వెళ్తున్న తల్లీకొడుకును బొలెరో వాహనం వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తల్లి ఉదయ్ లతారెడ్డి(49) అక్కడికక్కడే మృతిచెందగా.. కొడుకు వేదాంత్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని గాయపడిన వేదాంత్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే లతారెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మద్యం మత్తులో వాహనం నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు అయ్యింది.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఏడాదిలోగా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కావాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ తప్పదని అధికారులకు హెచ్చరిక

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం (ఆర్అండ్ఆర్) ప్రక్రియలను వేగవంతం చేసి, సంవత్సరంలోపు అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్పెషల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఈఈలు), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (డీఈలు), అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈలు), ల్యాండ్ అక్విజిషన్ అధికారుల (ఎల్ఏఓలు)తో జిల్లా కలెక్టర్ ప్రాజక్టుల భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు.ప్రతి ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్ భూసేకరణ, అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాసం (ఆర్అండ్ఆర్) పనులను వేగంగా పూర్తి చేసి





నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను సకాలంలో సిద్ధం చేసి నిధులు సమకూర్చుకుని ప్రాజెక్టులను నిర్దేశించిన గడువులో పూర్తి చేయాలని తెలిపారు. ఆర్అండ్ఆర్ కాలనీల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీతో పాటు, ఇతర మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల వల్ల ప్రభావితమయ్యే ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, వారి సహకారంతో పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను ఏడాదిలోపు పూర్తి చేయడం ప్రతి అధికారి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రాజెక్టుల అమలులో నిర్లక్ష్యం, జాప్యం లేదా అలసత్వం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సస్పెన్షన్‌కు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, అసిస్టెంట్ కలెక్టర్ ( ట్రైని) శ్రీకాంత్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, ఇరిగేషన్ శాఖ ఈఈలు, డీఈలు, ఏఈలు, ల్యాండ్ అక్విజిషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

## మిడ్జిల్‌లో పశువైద్య సేవలపై ఆరా.. కొత్త ఉపకేంద్రాల ఏర్పాటుపై అధికారులకు ఆదేశాలు



**మహబూబ్‌నగర్ . జూన్ 30 అక్షర కలం :**

జిల్లాలో పాడి పశుసంపదను లంపి స్కిన్ వ్యాధి బారిన పడకుండా కాపాడేందుకు చేపట్టిన ఉచిత టీకాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం మిడ్జిల్ మండలంలో పరిశీలించారు. టీకాల కార్యక్రమం జరుగుతున్న ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్, పశు సంవర్ధక శాఖ అధికారులు, పశువైద్య సిబ్బందితో మాట్లాడి కార్యక్రమం పురోగతి, లక్ష్యాల సాధనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిడ్జిల్ మండలంలో అధిక సంఖ్యలో రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడుతూ జీవనోపాధి పొందుతున్న నేపథ్యంలో, పాల ఉత్పత్తి మరింత పెరిగేలా పశువైద్య సేవలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంత రైతులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్త పశువైద్య ఉపకేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మండల పశువైద్యాధికారి డాక్టర్ అనూప్ శివరాజ్‌తో మాట్లాడిన కలెక్టర్, మండలంలోని పశుసంవర్ధక రంగం పరిస్థితి, రైతులకు అందుతున్న పశువైద్య సేవలు, పాల ఉత్పత్తి పెంపునకు చేపడుతున్న చర్యలపై సమగ్ర సమాచారం తెలుసుకున్నారు. పశుసంపద రక్షణతో పాటు రైతుల ఆదాయం పెరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఉచిత లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా మిడ్జిల్, మల్లాపూర్, వేముల గ్రామాల్లో మూడు నెలలు నిండిన ప్రతి పాడి పశువుకు, దుక్కి దున్నే పశువుకు ఉచితంగా టీకాలు వేశారు. ఒక్కరోజే మొత్తం 564 పశువులకు టీకాలు అందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు లంపి స్కిన్ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం రావడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం, పని సామర్థ్యం దెబ్బతినడం వల్ల రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందని వివరించారు. అలాగే చర్మంపై, నోటిలో బొబ్బలు ఏర్పడి పుండ్లుగా మారడం వల్ల పశువులు మేత, నీరు తీసుకోకుండా బలహీనపడి మృత్యువాత పడే ప్రమాదం ఉంటుందని తెలిపారు. మూడు నెలలు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి ఒకసారి తప్పనిసరిగా లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకా వేయించాలని పశుసంవర్ధక శాఖ అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, మండల పశువైద్యాధికారి డాక్టర్ అనూప్ శివరాజ్, పశువైద్య సిబ్బంది నర్సింహ, శ్రీనివాస్, పాండు, గోపాలమిత్రలు నరసింహ, వేణుగోపాల్, రామకృష్ణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# గాంధీ , అంబేద్కర్‌లలో మంచిని గ్రహించాలి

## ఖమ్మం విద్యుత్ శాఖ ఆఫీసు ప్రాంగణంలో విగ్రహాల పునః ప్రతిష్ఠ

## విద్యుత్ శాఖ లో ప్రమాదాలు నివారించుదాం : వరంగల్ డైరెక్టర్ వంగూరి మోహనరావు .

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం విద్యుత్ సర్కిల్ ఆఫీసు ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల చెడిపోయిన కారణంగా వాటి స్థానములు కొత్తవి ప్రతిష్టాపన కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమానికి డిపార్ట్మెంట్లో ఉన్న ఇంజనీర్లు , యూనియన్లు , ఇంజనీరింగ్ అసోసియేషన్లు , వెల్ఫేర్ అసోసియేషన్ లు అందరూ కాంట్రిబ్యూషన్ ద్వారా నూతన విగ్రహాలను ప్రతిష్టించారు . సూపరిండెంట్ ఇంజనీర్ ఈ శ్రీనివాస చారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగినది . ఖమ్మం జిల్లాలో వినియోగదారులకు అవసరమయ్యే విధంగా ప్రణాళికలు కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మించి మారుతున్న పరిస్థితులకు , వాతావరణాలకు అనుగుణంగా ఎంతో ఎన్నో మార్పులకు , ప్రభుత్వ , అధికారుల , విద్యుత్ శాఖ అధికారులు , సిబ్బందితో ముందుకు వెళు తున్నట్టు తెలియజేసినారు . డైరెక్టర్ (ప్రాజెక్ట్ ) వంగూరి మోహన్ అంబేద్కర్ , గాంధీ విగ్రహాలను ఆవిష్కరించి పూల మాల తో నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో ఉన్న లోపాలు మెరుగుపరచుకొని ప్రమాదాల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని కచ్చితంగా భద్రత నియమాలను పాటించాలని కోరారు . సమావేశంలో అందరి చేత ప్రమాదాల నివారణకు , సంస్థ రక్షణకు ప్రతిజ్ఞ చేయించినారు . ఈ కార్యక్రమంలో యూనియన్ ఇంజనీర్లు బాబురావు , నాగేశ్వరరావు , బద్రుపవార్ , రాములు , రామారావు , శ్రీనివాసరావు , టి.వెంకటేశ్వర్లు , సివిల్ వెంకటేశ్వర్లు రమేష్ కుమార్ , అకౌంట్ అధికారి శ్రీధర్ , పి ఓ తిరుపతి వీరితో పాటు యూనియన్ లీడర్లు 1104 శేషగిరిరావు , 327 సత్యనారాయణ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం యు శ్రీనివాసరావు , సిఐటియు . ఎం ప్రసాద్ , తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ వై వి ఆనంద్ కుమార్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రమేష్ కుమార్ , తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు నాగమల్లేశ్వరరావు , తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ విక్రమ్ , కోక్యా నాయక్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఓసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జి నరేష్ కుమార్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జయశంకర్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ముస్లిం మైనారిటీ అసోసియేషన్ ఖాదర్ బాబా , తెలంగాణ ఎలక్ట్రిసిటీ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బి వీరభద్రం తదితరులు హాజరై ప్రసంగించారు .



# కార్యకర్తల అవగాహనా సదస్సులో పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి జీవన్ రెడ్డి

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి వర్యులు టి జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, , తాటిపర్తి రాంచంద్ర రెడ్డి, తాటిపర్తి జఖ రెడ్డి, పాక్స్ ఛైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి,సర్పంచ్ జున్ను రాజేందర్, పొట్టవతిని సతీష్, శీలం సురేందర్, స్వామి రెడ్డి, పోనిశెట్టి మహేష్, రవి, మల్లారెడ్డి,వంశీ, చెవుల గంగన్న, మాజీ ఎంపీపి ధర రమేష్ బాబు, శ్రీరాముల గంగాధర్లతో కలిసి, సర్ పై అవగాహన కల్పించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో సర్ లో ఎప్పుడూ కూడా ఇటువంటి ఆంక్షలు లేవు . ఓటరు ఉన్నారా లేదా అని పరిశీలించారు...మృతుల ఓటర్లు తొలగించారు. ఎన్నికల సంఘం సర్ తో ప్రజల్లో భయానక వాతావరణం నెలకొల్పింది.సర్ పేరిట పశ్చిమ బెంగాల్లో 30 లక్షల ఓట్లు తొలగించారు.సర్ లో ఆంక్షలు అధికార పార్టీ తో పాటు ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ కూడా అంతే బాధ్యత.సర్ తో ప్రతి ఓటరును కలిసే అవకాశం వస్తుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..ఓటు తొలగిస్తే అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది.. సంబంధిత పత్రాల సమర్పణతో ఓటు నమోదు చేస్తారు.బీ ఆర్ ఎస్ తరపున ఓటరుకు అండగా ఉండేందుకు లీగల్ సలహాలు, సూచనల కోసం కమిటీ పనిచేస్తుంది. ప్రతి పక్ష పార్టీ అంటే.. ప్రజా పక్షం.. కేసీఆర్ నాయకత్వం పట్ల విశ్వాసంతో ఉన్నాను..ప్రజలను అబద్ధపు ఆశల పల్లకిలో ఊరేగించి, కాంగ్రెస్ అధికారంలో కి వచ్చింది.రేవంత్ రెడ్డి రైతు బంధు రెండు ఎకరాలకు ఇచి ఎగవేశారు.ఏ విధమైన ఆంక్షలు లేకుండా రైతు బంధు ఇచ్చారు.దేశంలో ఎక్కడా లేని విధము గా రైతు బంధు అమలు చేశారు.ప్రభుత్వం రైతు బీమా ప్రీమియం చెల్లించలేకపోవడంతో బీమా కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.ప్రతి క్వింటాల్ పై సుమారు 8 కిలోల చొప్పున కోత కోశారు. ఎకరానికి ఆరు వేలు దోపిడి చేశారు.ఉన్న మాట అంటే ఉలిక్కిపడుతున్నారు..ధర్మ కాంట్ ప్రకారం పేమెంట్ చెల్లించకుండా ట్రక్ షీట్ ప్రకారం చెల్లించారు.బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరిన తర్వాత మానసికంగా సంతోషంగా ఉన్న.. ప్రజల పక్షాన పోరాటం చేయడం నా నైజం..నేను ప్రతి పక్షంలో ఉన్నా కేసీఆర్ 70 కోట్లు మంజూరు చేశారు.. కేసీఆర్ పాలనలో ఒకే విధమైన పాలసీ అమలు చేశారు.పారిశుద్ధ్యం కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించాలి.. కానీ నిధులు విడుదల చేయకుండా కేంద్ర



ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు దారి మళ్ళిస్తున్నాయి..ముప్పై నెలలుగా జగిత్యాల్ ఎమ్మెల్యే రెన్యువల్ బీట్ కూడా పూర్తి చేయలేకపోయారు.తమిళనాడు సీ ఎం విజయ్ కు కేసీఆర్ ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పథకం ఆదర్శం..కెసిఆర్ రెండు వందలు ఉన్న పెన్షన్ రెండు వేలకు పెంచారు.బీడీ పెన్షన్ దేశంలో ఎక్కడా లేదు.. కేవలం కేసీఆర్ ప్రవేశపెట్టారు..ముప్పయి నెలలుగా రేవంత్ రెడ్డి ఒక్కరికి కూడా బీడీల పెన్షన్ ఇవ్వలేదు..కాళేశ్వరం ప్రాజెక్ట్ లో కుంగిన పిల్లర్లు మరమతు చేయించలేదు.. తు మ్మ డి హెట్టి పై చేర్చిందేందుకురేవంత్ రెడ్డి కి అపాయింట్మెంట్ ఇవ్వడం లేదంటే సిగ్గు పడాలి...రెండేళ్లలో జగిత్యాల ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని సవాలు విసిరారు..ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కు స్థలం కూడా కేటాయించలేకపోయారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ పొలస లో ఏర్పాటు చేయాలి..అందరూ కల్సి కట్టుగా, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ.. కరీంనగర్లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలువకూడదు.తెలంగాణ పునర్నిర్మాణం కావాలంటే కెసిఆర్ ముఖ్యమంత్రి రావాలి..కేసీఆర్ రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలి.. నిదానం జగిత్యాల నుండి వచ్చింది..రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం అవశ్యకతను ప్రజలకు వివరించాలి..రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని నినదించారూ.జూలై 7న కేటీఆర్ సమావేశానికి ఊరూరా తరలి వచ్చి విజయవంతం చేయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా తొలి మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ ... మాట్లాడుతూ..సర్ లో అర్హుల ఓట్లు తొలగించకుండా బూత్ లెవెల్ ఏజెంట్స్ సరి చూడాలి. ఓటర్లను కలిసే అవకాశం సద్వినియోగం చేసుకోవాలి.కాంగ్రెస్ బీజేపీ రెండు పార్టీలు తోడు దొంగలే ..పార్టీ కార్యాలయంలో న్యాయ సహాయం అందిస్తాం..బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి.సభ్యత్వ నమోదు కోసం యాప్ రూపొందించారు.. జగిత్యాల నుండి సభ్యత్వం రికార్డు స్థాయిలో చేయాలి..బీ ఆర్ ఎస్ లో జీవన్ రెడ్డి చేరికతో వెయ్యి ఏనుగుల బలం చేకూరింది.

# ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్‌బీ డీఎస్పీ వెంకటరమణకు ఘన సన్మానం....

జిల్లా స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) డీఎస్పీ వెంకటరమణ గారి ఉద్యోగ విరమణ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వీకేబీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై వెంకటరమణ ను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో వెంకటరమణ గారు ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీతో, క్రమశిక్షణతో సేవలందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో సమర్థత, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి, సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని ఎస్పీ అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సహచర అధికారులు, పోలీస్ సిబ్బంది వెంకటరమణ గారితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలను ప్రశంసించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించి ఘనంగా వీడ్కోలు పలికారు.



# పక్కగా భూ హక్కులకోసం రీసర్వే....

## - భూ క్రయవిక్రయాల్లో మ్యాపులను అప్డేట్ చేయాలి....

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్/ కొల్చారం జూన్30(అక్షర కలం):-**



పక్కగా భూ హక్కుల కోసం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.మంగళవారం శివంపేట్ మండలం లోని బీక్యాతాండ లో ల్యాండ్ సర్వే డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భూభారతి భూముల రిసర్వే గ్రామసభ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ,ఆర్డీవో ఎడి సర్వే ఎంపీడీవో గ్రామ సర్పంచ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ శివంపేట మండలం 1946 సంవత్సరంలో రిసర్వే అయిందని, అప్పటి నుంచి చాలా సమస్యలు ఉన్నాయన్నారు. భూమి క్రయవిక్రయాల్లో మ్యాపులను కూడా అప్డేట్ చేయాలన్నారు.గ్రామాల్లో భూ నక్షల్లో సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. భూ రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి ప్రతి భూ కమతానికి ఆన్లైన్ డిజిటలైజేషన్లో పొంద పరుస్తామన్నారు. ఏలాంటి భూ వివాదాలు లేకుండా చేసి,భూమికి భూధార్ ను అందించడంజరుగుతుందన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే దీని ఉద్దేశం అన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారం కోసమే భూ రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లువివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాండ్ సర్వే అధికారి ఎ కిషన్, రైతుల పాల్గొన్నారు.

# మరికల్ పీహెచ్సీ, తీలేర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ :



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,30)**

మరికల్, జూన్ 30: రాష్ట్ర ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డా. రవీందర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సిద్ధప్ప, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సాయిరామ్ సోమవారం తీలైర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (ఎఎఎం హెచ్ డబ్లు) మరియు మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి హెచ్ సి) సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది హాజరు రిజిస్టర్, జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం అమలు, ఇంటింటి సర్వే కార్యకలాపాలు, సీజనల్ వ్యాధుల నివారణకు చేపట్టిన సన్నద్ధతను పరిశీలించారు. అలాగే అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం పీహెచ్సీలోని ఓపీ విభాగం, ఫార్మసీ, ప్రసూతి గది (లేబర్ రూమ్), ప్రయోగశాల (ల్యాబొరేటరీ)తో పాటు ఆసుపత్రి పరిసరాల పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన వైద్య సేవలు అందేలా విధులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో అధికారులు నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అందుతున్న సేవల పట్ల రోగులు సంతృప్తి వ్యక్తం చేయగా, ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న మరికల్ పీహెచ్సీ సిబ్బందిని అధికారులు అభినందించారు.ఈ విషయాన్ని మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కే.హైమావతి



**అక్షర కలం సిద్దిపేట జూన్ 30:**

చిన్న కోడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కే హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవ పరిశీలించారు.ఓ పి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. మెడికల్ ఆఫీసర్ మరియు సిఎచ్ఓ - సూపర్ వైజర్ లు ఫీల్డ్ లో ఉన్నట్లు సిబ్బంది తెలపగా వారికి వీడియో కాల్ లో నిజంగానే ఫీల్డ్ ఉన్నారా అని నిజనిర్ధారణలో గ్రామాల్లో ఇంటింటికి పోలియో చుక్కల వేసే కార్యక్రమం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కి తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళితే తప్పనిసరిగా పి హెచ్ సి కి వచ్చి అటెండెన్స్ రిజిస్టర్లో సంతకం పెట్టాకే ఫీల్డ్ కి వెళ్లాలని, ఫీల్డ్ వివరాలు సైతం అటెండెన్స్ రిజిస్టర్ లో మెన్షన్ చేయాలని మెడికల్ ఆఫీసర్ ను హెచ్చరించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని మెడికల్ పరికరాలు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

# బాసాని నాగేశ్వరరావు ను పరామర్శించిన టీడీపీ నేత ముద్రగడ వంశీ, సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు.

**అక్షర కలం / భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం, సత్యనారాయణపురం గ్రామం, నివాసి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాసాని నాగేశ్వరరావు ఖమ్మం జిల్లాలోని ముదిగొండ రహదారి దగ్గర ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో ఖమ్మంలోని మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసుకున్న టిడిపి ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ సర్పంచ్, టీడీపీ నాయకులు చాందావత్ రమేష్ బాబు మంగళవారం ఖమ్మంలోని మమత హాస్పిటల్ కి వెళ్లి బాసాని నాగేశ్వరరావును పరామర్శించి భరోసాను కల్పించారు.వారు డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరగా డాక్టర్ బాసాని నాగేశ్వరరావుకు పెద్ద ప్రమాదమే తప్పిందని వారి ఆరోగ్య పరిస్థితిని టిడిపి నాయకులకు వివరించారు , త్వరగా కోలుకుంటారని అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర కేంద్ర పార్టీ కార్యాలయం కు సమాచారం అందించగ మంత్రివర్యులు నారా లోకేష్ బాసాని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతొ మాట్లాడించడం జరిగిందని,ఆయన కుమారుడు నవీన్ కు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారని టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగ్గెల రాజేష్, శ్యామ్ పొదిల, నాని తదితరులు వున్నారు.



# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

# ఘనంగా మండల ప్రజా పరిషత్ పర్యవేక్షకులు రాములు పదవి విరమణ కార్యక్రమం

**కడల స్వరూప రాములు ఉద్యోగ పదవీ విరమణ మహోత్సవం...**

**కడల స్వరూప రాములు ఉద్యోగ విరమణ మహోత్సవం ఘనంగా జరిపిన కుటుంబ సభ్యులు...**

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ అడిటోరియంలో ఝరాసంగం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ కడల రాములు ఉద్యోగ విరమణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు..ఇన్ని సంవత్సరాలుగా ఉద్యోగ నిర్వహణలో నీతి నిజాయితీగా పనిచేసిన కడల రాములు నేడు ఆరోగ్యవంతుడుగా పదవీ విరమణ పొందడం సంతోషంగా ఉందని శ్రేయోభిలాషులు తెలిపారు, ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో మిత్రులతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నా మన్నారు. ఈ సందర్భంగా కడల రాములు మాట్లాడుతూ తాను ఉద్యోగంలో టైపిస్ట్ నుండి సూపరింటెండెంట్ గా ఎదగడానికి సహకరించిన కుటుంబ సభ్యులకు తోడ్పాటు అందించిన అధికారులకు తోటి ఉద్యోగులకు బందుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కడల స్వరూప రాములు దంపతులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలు పూలమాలలతో సత్కరించారు..

# జులై 2న కళాశాలల బంద్ విజయవంతం చేయండి

**జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 30:**

ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని పాత పద్ధతిలోనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ జులై 2న కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలని జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పూరెళ్ల నితీష్ మాట్లాడుతూ, బీసీ ఐకాస చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ చేపట్టిన బంద్ కు బీసీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడు బడ్జెట్లను ప్రవేశపెట్టినా రాష్ట్రంలోని 14 లక్షల మంది పేద ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల ఫీజు బకాయిలను ఇవ్వకుండా ఉన్నత విద్యకు దూరం చేసే కుట్రలు చేస్తోందని ఆరోపించారు. జిల్లాలోని ప్రైవేట్ కళాశాలలు బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ విద్యార్థి సంఘం నాయకులు పవన్, సాయితేజ, విష్ణు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కామన్ డైట్ మెనూ తప్పనిసరి పాటించాలి

**అన్నం పరబ్రహ్మ స్వరూపమని వృధా చేయకుండా తినాలన్నారు**

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**



సిద్దిపేట నియోజకవర్గం లోని చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియనుక్షేత్రస్థాయిలోపరిశీలించారు.అన్నం, సాంబారు,వంకాయ ఆలుగడ్డ టమాట అన్ని కలిపిన కూర లను తనిఖీ చేస్తూ విద్యార్థులు హాజరు ప్రకారం కూరగాయలు కొలత ప్రకారం తీసుకున్నారా విద్యార్థులకు సరిపోతుందా అరా తీశారు.చేసిన ప్రతి వంటకం విద్యార్థులకు సరిపోయేంత వండి వడ్డించాలని లేనియెడల సహించేది లేదని హెచ్చరించారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.భోజనం చేస్తూ విద్యార్థులతో ఆప్యాయంగా పలకరిస్తూ భోజనం ఎలా ఉంది, రోజు ఎలా పెడుతున్నారు.మెనూ పాటిస్తున్నారా,అందరికి సరిపోతుందా అని అడగ్గా బాగుంటుందని అందరికీ సరిపోతుందని విద్యార్థులు కలెక్టర్కు తెలిపారు.ఆహార పదార్థాలను బాగా నమిలి తినాలని అన్నం పరబ్రహ్మ స్వరూపమని వృధా చేయకుండా శుభ్రంగా తినాలని సూచించారు. శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసికంగా దృఢంగా ఉంటారని అన్ని కూరగాయలు ఇష్టంగా తినాలని తెలిపారు.కూరల నాణ్యత మరియు రుచి మెరుగుపరచాలని కూరలో ఇష్టానుసారంగా ఉప్పు- కారం తో ఎలా ఉన్నా పిల్లలు ఏం అడగకుండా తింటారని నిర్లక్ష్యం వైఖరి సహించేది లేదని, ప్రతిదీ సమపాళ్లల్లో వేసి విద్యార్థులకు పెట్టాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సలీం తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 30:**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న నైపుణ్య అభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే చర్యలలో భాగంగా చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను సందర్శించారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుందని, ఈ క్రమంలో చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ తో కలిసి మునిసిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణం, పైప్ లైన్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి



గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి ఫిజిక్స్ సబ్జెక్టులో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం చెన్నూరు మున్సిపల్ పరిధిలోని 3, 4, 11 వార్డులలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహశీల్దార్ మల్లికార్జున్ తో కలిసి పరిశీలించారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన తర్వాత సేకరించాలని, ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955